
# ఫుట్‌బాల్

## మన్నెం శారద



వర్షం సన్నగా కురుస్తోంది.

గాలి మాత్రం బలంగా ప్రకృతిలోని యావత్తుశక్తినీ అరువు తెచ్చుకొని వీస్తోంది. కిరాయి బంధువుల్లాంటి మేఘాలు ఏ క్షణాన 'ఊ' అన్నా ఉద్రేకపడి ఏడ్వటానికి సరిహద్దుల్లోని సైన్యంలా తిష్ఠ వేసి ఉన్నాయి.

రాత్రి పది గంటలు దాటుతుండగా కాకినాడ నుంచి వచ్చిన ఆఖరి బస్సులోంచి బాలు మాత్రమే తాళ్ళరేవులో దిగేడు.

దిగీ దిగగానే గాలితో కూడిన చినుకులు అతని రెండు చెంపల్నీ నాటుసరసం చేసే పల్లెటూర్రి పెళ్ళాంలా ముద్దు పెట్టుకున్నాయి. శరీరమంత ఆ స్పర్శకి జివ్వుమంది బాలూకి. గబగబా జేబులోని రుమాలు తీసుకొని మొహాన్ని అద్దుకొని ముందుకి నడిచేడు. నిజానికి అత నాట్టే కష్టపడి నడవకుండానే గాలి అతన్ని నెట్టేస్తోంది. వర్షం అతని చొక్కాని తడిపేసింది.

అతను గబగబా మెయిన్ రోడ్డు దిగి పక్కదారి పట్టేడు. దారి పొడుగునా ఉన్న తాటిచెట్లు పూనకం వచ్చినట్లు ఊగుతున్నాయి. అక్కడంతా ఇంకా సరిగ్గా ఇల్లు పడకపోవడం వల్ల హద్దులేని గాలి విచ్చలవిడిగా ఈల లేస్తూ అత్యంత వేగంతో వీస్తోంది. బాలూ క్రాఫంతా చెదరి నొసలంత పరచుకొంది. అతను డొంకంతా నడిచి మరో కాలి బాట వెంట వెయ్యి కాసులవారి వీథి చేరుకున్నాడు. వెయ్యి కాసుల వెంకాయమ్మ స్వయంగా బాలూకి అమ్మమ్మ. బాలు తల్లి వంశం వారికి ఆ రోజుల్లోనే వెయ్యి కాసుల బంగారం ఉండటంవల్ల వాళ్ళకి ఆ ఇంటి పేరు వచ్చిందని వెంకాయమ్మ గర్వంగా చెప్పడం అతను చాలాసార్లు విన్నాడు.

ఆమెని చూస్తే బాలూ కెందుకో చెప్పలేని చిరాకు; ప్రతి బంధుత్వాన్నీ స్నేహాన్నీ ఆమె బంగారంగా మారకం చేసి వ్యాపార సరళిలో మాట్లాడుతుంది.

బాలూ ఒకసారి తన స్నేహితుడు రఘుని తీసుకొని ఇంటి కెళ్ళేడు. వెంకాయమ్మ అప్పుడు అక్కడే ఉంది. ఆ మాట కొస్తే సంవత్సరానికి తొమ్మిది నెలలు ఆవిడ కూతు రింట్లోనే మకాం పెట్టేది. ఆవిడ తాళ్ళరేవు వెళ్ళిందంటే అప్పుడు ఊడ్పుల్లో, కోతల్లో, నాట్లో అనుకోవాలి.

"ఎవ రీ అబ్బాయి?" అంది వెంకాయమ్మ రఘు మొహంలోకి ఆరాగా చూస్తూ.

"నా ఫ్రెండ్ మామ్మా ! ఇద్దరం ఫుట్‌బాల్ ప్లేయర్స్‌మి !" అన్నాడు చాలా ఉత్సాహంగా.

"ఏం కులం?" అంది వెంకాయమ్మ వెంటనే.

ఆ ప్రశ్న స్నేహితు డెక్కడ విన్నాడో నని తెగ సిగ్గుపడిపోయేడు బాలూ.

"ఛ ! అలా కులాలు అడక్కూడదు. వాడేమన్నా అనుకోడూ !" అన్నాడు కనురుకొంటూ.

"ఏవన్నా అనుకుంటాడంటే నిజంగా తక్కువ కులమే నన్న మాట" అంది వెంకాయమ్మ అంతకన్నా మొండిగా.

పదహారేళ్ళ బాలూకి ఆవిడ తీరు చూసి కోపమయితే ముంచుకొచ్చింది గాని తిప్పి ఎలా జవాబు చెప్పాలో తెలియలేదు.

"సర్లే, ఏవన్నా ఉంటే పెట్టు తింటాం. వెంటనే ఫుట్‌బాల్ ఆడుకోవాలి" అన్నాడు మాట మారుస్తూ.

బదులుగా "బాలూ !" అని లోపల్నుంచి తల్లి పిలుపు వినిపించింది.

"ఏమ్మా?" బాలూ లోని కెళ్ళేడు.

"దారిన పొయ్యే వాళ్ళందర్నీ తెచ్చి అది పెట్టు, ఇది పెట్టు అనడానికి ఇది సత్రమా?" బాలూ తల్లి మాట వరండాలో కూర్చున్న రఘుకి వినిపిస్తూనే ఉంది.

"ఎవరు దారిన పొయ్యేవాళ్ళు? రఘు నా ఫ్రెండు. వాళ్ళింటి కెళ్తే వాళ్ళమ్మ ఎంత బాగా చూస్తుందో తెలుసా?" అన్నాడు బాలూ రోషంగా.


"తెలుసు తెలుసు ! అలాగేగా ఆస్తంత ఆర్పేసింది శకుంతల. ఇప్పుడు ఊరంత అప్పులు. తలకాయంత బొప్పెలు. పిచ్చివేషాలు వెయ్యక స్టోరు గదిలో కెళ్ళి రెండు అరిసెలు తిని మంచినీళ్ళు తాగి బయటకెళ్ళు. నడుమంత వంచుకొని మామ్మ పిండి కొట్టి అరిసెలు తెచ్చింది వీథి వెధవలకి పెట్టడానిక్కాదు" అంది అరుంధతి కోపంగా.

"నాకూ అక్కర్లేదు" బాలూ రోషంగా బయట కొచ్చేసరికి రఘు అక్కడ లేనేలేడు.

"పోయేడు సన్నాసి ! కులం తక్కువ వెధవకి రోష మొకటి" అంది వెంకాయమ్మ వెటకారంగా.

బాలూకి ఆవిణ్ణి పీక పిసికి చంపేయాలన్నంత కోపం వచ్చింది కాని ఏం చేయలేకపోయేడు.

మరోసారి బాలూ టీమ్‌కి ఫుట్‌బాల్ ఆటలో ఇంటర్ స్కూల్



కాంపిటిషన్‌లో వెండి కప్పొచ్చింది. ఆ కప్పు చూసి బాలూకి సొంతంగా ఇవ్వనందుకు మూతి విరిచింది వెంకాయమ్మ.

"ఇది వెండా పాడా? అంత కోటింగు నరుకు. ఆ వెధవ ఎగురుడు ఎగిరే బదులు పనికొచ్చే పని చెయ్యరాదూ?" అంది హేళనగా.

అమ్మమ్మ గురించి తలుచుకుంటే ఒక్క మంచి నంఘటనా అతని స్మృతిపథంలో మెదలదు. అందుకే ఎప్పుడూ అతను ఆవి డింటికి రాడు. కాని ఆరు నెలలుగా అతనికి రాక తప్పడంలేదు. కారణం తల్లి అక్కడే తిష్ఠ వెయ్యడం.

గుమ్మంలోకి అడుగు పెట్టగానే కూడని స్థలాని కొచ్చినట్లు అతని శరీరం నన్నగా కంపించింది. అయినా మనసు చంపుకొని తలుపు తట్టేడు.

మరో అయిదు నిముషాలకి "ఎవరూ?" అంది వెంకాయమ్మ తలుపు తెరువకుండానే.

"నేనే !" అన్నాడు బాలూ.

"నే నంటే?"

"నేను... బాలూని !"

"నువ్వా నాయనా ! ఇప్పుడు తీరిందా రాచకార్యానికి. ఈ గాలి వానలో రాకపోతేనేం?" అని నణుగుతూ తలుపు తీసింది.

బాలూ ఆవిడ నణుగుడుకు జవాబు చెప్పలేదు.

"అమ్మ నిద్రపోతోందా?" అన్నాడు చెప్పులు గోడవార విడుస్తూ.

"నీ బాబు చేసిన నిర్వాకానికి మీ అమ్మకి నిద్ర కూడా పడుతుందా? ఏదో మంచంమీద పడి ఉంది చావుకి, బతుక్కీ మధ్య" అంటూ సాగదీసింది వెంకాయమ్మ.

బాలూ ఆవిడ మాట పట్టించుకోకుండా తల్లి గదిలో కెళ్ళి లైటేసేడు.

అరుంధతి మోచేతిని కళ్ళమీద పెట్టుకొని పడుకొనుంది. తల్లి మెలకువగా ఉండి కూడా తనని పలకరించడంలేదని బాలూ లేత మనసు గాయపడింది. కళ్ళలో నీళ్ళు చివ్వున ఊరేయి. అప్పుడప్పుడే మొలకెత్తుతోన్న పురుషత్వం దెబ్బతింది అవమానంతో.

అయినా మనసు చంపుకొని "అమ్మా" అన్నాడు గొంతు పెగుల్చుకొని.

"ఊఁ !" అంది అరుంధతి కళ్ళమీద చెయ్యి తియ్యకుండానే.

బాలూ ఏం మాట్లాడలేకపోయేడు. మౌనంగా ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాడు.

కొడుకు ఏం మాట్లాడకపోవడం గమనించి ఆమె చెయ్యి తీసి అప్పుడు చూసింది.

బాలూ తల దించుక్కూర్చున్నాడు.

"ఏవన్నార్రా?" అంది కొన్త కోపంగా.

"మొహం చూస్తే తెలియడంలేదూ, తొంటి చెయ్యి చూపించేడని?" అంది వెంకాయమ్మ వెటకారంగా.

అరుంధతి కొడుకు వైపు కోపంగా చూసి - "ఏరా, బెల్లం కొట్టిన రాయిలా ఉలకవేంటి? మామ్మ చెప్పింది నిజమేనా?" అంది.

"తన దగ్గర డబ్బు లేదట" అన్నాడు మెల్లిగా.

"పెళ్ళిమీద పెళ్ళి చేసుకోడానికయితే ఉందా ముష్టి మొహానికి !" అంది అరుంధతి కోపంగా.

"ఇంతకీ ఏవంటాడు?" అంది వెంకాయమ్మ అక్కడి నంగతులు తెలునుకోవాలని మహా ఉత్సాహంగా.

బాలూకి ఆ విషయాలు చెప్పడానికి చిరాగ్గా ఉన్న చెప్పక తప్పలేదు.

"నా దగ్గ రేముంది నీ కంత పెద్ద చదువు చెప్పించడానికి? ఆస్తంతా మీ అమ్మ పేరునే ఉంది. ఆవిణ్ణి అడుగు. ఉన్న జీతంలో మనోవర్తి ఏడ్చింది. గళ్ళి ఈ నంసారాన్ని పోషించాలి - అన్నారు" అన్నాడు తల దించుకొని.

"చూశావా, ఎప్పుడూ నీ ఆస్తిమీదే వాడి కన్ను. ను వ్వెందుకు చెప్పించాలి? కని రోడ్డుమీద పడేస్తే సరిపోతుందా? తండ్రిగా ఆ బాధ్యత వాడిదే" అంది వెంకాయమ్మ కూతురి వైపు చూస్తూ.

అరుంధతి కోపాగ్నిలో ఆజ్యంగా చేరేయి వెంకాయమ్మ మాటలు.

"అవును. తండ్రినని తేరగా చెప్పుకోగానే నరికాదు. ఈ వయసులో పెళ్ళి చేసుకొని మీసాలకి రంగేసుకొని ఊరిగితే నరిపోదు. చచ్చినట్టు చదువు చెప్పించి, నంసారాలు మోస్తే తెలుస్తుంది. వెళ్ళు. వెళ్ళి నాకేం అవసరంలేదనీ, ఈ ఆస్తి వాడి బాబు సొమ్ము కాదనీ... మా అమ్మ ఇచ్చిందనీ చెప్పు" అంది అరుంధతి ఆవేశంగా లేచి కూర్చొని.

బాలూ తల్లి వైపు అదోలా చూసి - "ఎల్లుండే ఆఖరి రోజు" అన్నాడు.

"అవున్రా. ఆ నంగతి నీ బాబుకి చెప్పు. కొడుకుని చిన్నప్పటి నుంచి డాక్టరు చదివిస్తానని చివరికి టింగురంగా అని పెళ్ళి చేసుకొని కులుకుతా?! వెళ్ళి ఆయన పీకలమీదనే కూర్చో" అంది అరుంధతి కసురుతున్నట్టుగా.

బాలూ జవాబు చెప్పలేదు. వస్తోన్న దుఃఖాన్ని బలవంతంగా అదిమిపట్టడం వల్ల అతని మొహం జేవురించిపోసాగింది.

"అసలు మెతకదనమంతా వీడిలో ఉంది. వయను రాగానే నరా, తండ్రిని నిలవెయ్యలేవూ? అంత చవటతనం కూడదు" అంటూ వంత పాడింది వెంకాయమ్మ.

బాలూ ఏం మాట్లాడకపోవడంతో ఇక ఆ ఇద్దరికీ ఏమనాలో తోచలేదు.

"నువ్వు... మాట్లాడేటప్పుడు 'అది' ఉందా?" అంది అరుంధతి కొడుకు మొహంలోకి ఆరాగా చూస్తూ.

బాలూ అర్థంకాక తల్లి మొహంలోకి చూశాడు.

"అదేరా... నీ బాబు రెండో పెళ్ళాం" అంది వెకాయమ్మ వివరిస్తున్నట్లుగా.

బాలూ ఉన్నదన్నట్లుగా తల ఊపేడు.

"అదే వనలేదా?"

"నా చదువుకి అప్పులు చేస్తే... రేపు తనకి పుట్టబోయే పిల్లలకి ఏం పెట్టాలి, న్యాయం ఆలోచించు - అంది" అన్నాడు బాలూ మెల్లిగా.

"ఆహా, నతీ సావిత్రి ! నా నంసారానికి నిప్పు పెట్టినప్పుడు లేదా ఈ తెలివి? నా బిడ్డలకి లేదా హక్కు? ను వ్వా ముక్క అడగలేకపోయావురా, నంగనాచి తుంగబుర్రని" అంది అరుంధతి.

బాలూ అలాగే కూర్చున్నాడు.

"నర్లే, అన్నం తిన్నావా?" అంది అరుంధతి కొడుకు మొహాన్ని అప్పుడు తేరిపార చూస్తూ.

"ఉహు !"

"పదయితే. అన్నం కూడా పెట్టి వంపలేకపోయాడా నీ బాబు? అందుకేరా, ఏనుగంత తండ్రి కన్నా ఎలకంత తల్లి నయం అంటారు" అంది వెంకాయమ్మ లేస్తూ.

"వద్దు" అన్నాడు బాలూ.

"ఏం?"

"ఆకల్లేదు."

"నరే పడుకో. పొద్దుటే వెళ్ళి అంతు తేల్చుకో" అంది అరుంధతి.

బాలూ మంచంమీద శరీరాన్ని వాల్చాడే కాని కంటిమీద కునుకు మాత్రం రావడంలేదు.

చిన్ననాటి నుంచి మెడిసిన్ చదవాలని ఎన్నో కలలు కన్నాడు. కష్టపడ్డాడు. ఎంట్రన్స్‌లో సీటొచ్చినా ఫీజు కట్టడానికి దెబ్బలాడుకొంటున్నారు తల్లిదండ్రులు. తల్లికి ఆస్తి, అంతస్తుల పిచ్చి. తండ్రికి సావిత్రి పిచ్చి. ఈ రెండూ తన భవిష్యత్తుని కాల్చేస్తుంటే పిచ్చిపట్టి తిరుగుతున్నాడు పదిహేడేళ్ళ బాలూ.

** ** **

"బాధ్యత ఉందని ఆవిడగారు చెప్పాలా? నాకూ తెలుసు కన్నందుకు నిన్ను చదివించాలని. కాని స్తోమత లేక కదా చెబుతూంట! కొడుకు డాక్ట రవుతా డంటే ఏ తండ్రి నంబరపడడు? కాని ఆ చదువు ఒకనాటికి తెగేదా? ఆ తరువాత ఎం. డి. అని, ఎం. ఎస్. అని ఏవేవో తగలడ్తాయి. అందుకే ఇది నావల్ల అయ్యే పని కాదు. నిన్ను నడి నముద్రంలో ఏవీ వదిలెయ్యనులే. లక్షణంగా బి. ఎస్‌సి. చదువుకో. ఎలాగో తంటాలు పడి చెప్పిస్తాను" అన్నాడు బాలూ తండ్రి రామారావు.

"ఒక్కగా నొక్క కొడుక్కి కూడా తీసి ఖర్చు పెట్టక ఆవిడ ఆస్తంతా ఉట్టి కట్టుకొని వేలాడుతుందా? ఎంత పంతమో మనిషికి" అంది సావిత్రి కోపంగా.

బాలూ జవాబు చెప్పకుండా బయటికి వచ్చాడు. అతని మననంతా శూన్యంగా, భావరహితంగా తయారైంది. తను ఎవరినీ నిలదీసి అడగలేదు. పేచీ పెట్టుకోలేడు. కష్టపడినా ఫలితం లేని శ్రమ మిగిలింది.

"బాలూ !"

బాలూ ఉలిక్కిపడి వెనుతిరిగి చూశాడు.

రఘు నిలబడి ఉన్నా డక్కడ.

"కంగ్రాచ్యులేషన్స్‌రా. నీకు మెడిసిన్‌లో సీ టొచ్చిందట. శ్రీను చెప్పాడు. ఆ నంగతి తెలిసిం దగ్గర్నుంచీ మా నాన్న ఒకటే నన - 'పిల్లాడంటే బాలూనే. మీరూ ఉన్నారు" అని. నర్లే, ఎక్కడికి బయల్దేరేవ్?" అన్నాడు.

బాలూ శుష్కంగా నవ్వి - "ఊరికే తోచక" అన్నాడు.

"అయితే మా ఇంటి కెళ్దాం రా. మా అమ్మ నిన్ను చూడాలని తెగ కలవరిస్తోంది" అన్నాడు రఘు బాలూ చేతిని పట్టుకొని.

రఘు వెంట నడిచాడు బాలూ.

రఘు తల్లి శకుంతల బాలూకి కాఫీ ఇచ్చి - "నీకు మెడిసిన్‌లో సీ టొచ్చిందట. చాలా నంతోషం నాయనా" అంది.

బాలూ జవాబు చెప్పలేదు.

దిగులుగా ఉన్న బాలూ మొహంలోకి తదేకంగా చూసి - "బాలూ ! నేను విన్నది... నిజమేనా?" అంది శకుంతల.

బాలూ ఆవిడవైపు అనుమానంగా చూశాడు.

"అదే, మీ నాన్న.. రెండో పెళ్ళి చేసుకున్నాడని... మీ అమ్మ తాళ్ళరేవు వెళ్ళిపోయిందని."

బాలూ తల దించుకొన్నాడు.

"పోన్లే బాబూ, బాధపడకు. మీ అమ్మ అహమే ఇంతకు తెచ్చింది. అయినా రామారావుగారూ ఇంత పని చెయ్యకూడదు. ఎదిగిన నీ గురించి కొంచెం ఆలోచించాలి కదా?" అంది శకుంతల బాధగా.

"నర్లే, పెద్దాళ్ళ గొడవలు వాళ్ళు పడతారు. నువ్వు తెలివైనవాడివి. లక్షణంగా చదువుకో. నీ దారి నీ కేర్పడుతుంది" అంది ఓదార్పుగా.

బాలూకి అప్పు డొచ్చింది తెరలు తెరలుగా దుఃఖం.

వెక్కెక్కి ఏడుస్తున్న బాలూని చూసి నిర్ఘాంతపోయింది శకుంతల.

ఆమెలోని తల్లి హృదయం కదలిపోగా - "ఏంటి, ఏంటయింది బాలూ, ఛ, చిన్నపిల్లాడిలా ఏడుస్తావా?" అంది దగ్గరకి తీసుకొని ఊరడింపుగా.

బాలు పసిహృదయం కరిగి ప్రవహించింది ఆమె లాలనలో.

ఏడుస్తూనే జరిగిన నంగతులు చెప్పాడు.

శకుంతలమ్మ విషయం విని ఆశ్చర్యపోయింది.

** ** **

"ఈ పెళ్ళి ఎందుకు చేసుకున్నావని అడగం. ఎవరి వ్యక్తిగత బాధలు వాళ్ళవి. అయితే ఒకటి. మన కుమ్ములాటలో పసివాడు నలిగిపోకూడదు. బాలూ తెలివైన వాడు. మెడిసిన్‌లో సీటు రావడమంటే మాటలు కాదు. వాడి చదువుని నాశనం చెయ్యొద్దని అడగటానికి మాత్రమే వచ్చేను రామారావూ" అన్నాడు రఘు తండ్రి శ్రీపతి.

రామారావు మొహం ఎర్రబడింది.

"వాడు వీథిలో పంచాయతీ పెడుతున్నాడా?" అన్నాడు కోపంగా.

"అదే తొందరపాటు. మా వాడిదీ, మీ వాడిదీ ఈనాటి స్నేహం కాదు. బాధ అవుకోలేక బయటపడితే మా ఆవిడ అడిగి రమ్మంది" అన్నాడు శ్రీపతి.


## DIPLOMA ADMISSION
# CORRESPONDENCE COURSES

The Department of Distance Education, Indiana Academy of Management Sciences conduct Six months PG & UG DIPLOMA COURSES of the 'Institute of Law & Management' through correspondence. Admission for the following courses are Open throughout India. Diplomas awarded by ILM are Recognised under Govt. of Tamil Nadu Act 27 of 1975 and valid throughout the country. Only Limited seats are available.

| Post-Graduate Diplomas | Non-Graduates Diplomas |
|---|---|
| * Personnel Management & Industrial Relations | * Marketing |
| * Labour Law * General Law | * Banking |
| * Marketing * Business | * Business |
| * Materials * Production | * Sales |
| * Finance | * Hotel Management |
| * Advanced Advertising. | * Advanced Accountancy |
| Eligibility: Graduates | Eligibility: SSLC/Matric/PDC/Inter/PUC/HSC. |

* Excellent study materials are given *Nominal Fee Up-to-date information *Assignment works *Postal Examination.

Interested candidates may apply for 'FREE PROSPECTUS' to the Executive Director (Diploma Admission), Indiana Academy of Management Sciences, Post Box No. 1108, 1083, Mettupalayam Road, Coimbatore-641 002. Tamil Nadu.

"మీకు కూడా తెలుసు శ్రీపతిగారూ, అరుంధతి అహం. ఏనాడూ నన్ను భర్తగా గౌరవించి ఎరుగదు. కంచంలో అన్నం వడ్డించి ఎరుగదు. దానికితోడు ఆవిడ తల్లి వెంట ఉండి పెత్తనం చేసేది. ఆస్తి ఉందని న న్నొక పూచికపుల్లలా తీసిపారేసేది. ప్రేమకి మొహం వాచిన నేను నన్ను ప్రేమించిన ఈ సావిత్రిని ఈ వయసులో కట్టుకోవడం మీ కందరికీ ఎగతాళిగా ఉండొచ్చు" అన్నాడు రామారావు బాధగా.

"ఆ సంగతులు అడగడానికి రాలేదు రామారావూ. బాలూ సంగతి..."

"మీ రంతగా గట్టిగా చెబుతున్నా కాబట్టి, ఒక కండిషన్ మీదైతే బాలూని చదివిస్తాం" అంటూ తనంతట తాను బయట కొచ్చింది సావిత్రి.

శ్రీపతి ఆమె వైపు చూశాడు.

"బాలూ చదువు పూర్తి కాగానే, ఉద్యోగం రాగానే తన పది సంవత్సరాల సంపాదన మాకే ఇస్తానని బాండ్ రాసివ్వాలి."

ఆమె మాటకి నిశ్చేష్టు డయ్యాడు శ్రీపతి.

"అవునండీ. అవసరం తీరాక ఆవిడగారు కొడుకుని ఎగరేసుకుపోతే మాకు వడ్డీలూ, ప్లస్ అప్పూ మిగులుతాయి. ఈ కండిషన్‌కి ఒప్పుకొంటే తల తాకట్టు పెట్టి చదివిస్తాం" అంది సావిత్రి నిక్కచ్చిగా.

"నీ అభిప్రాయమూ ఇదేనా రామారావూ?" అన్నాడు శ్రీపతి రామారావు వైపు చూస్తూ.

"ఈ అభిప్రాయంలో తప్పేమీ కనిపించడంలేదు" అంటూ భార్యని సపోర్టు చేశాడు రామారావు.

** ** **

"ఛ, ఛ, వాళ్ళు మనుమల్లు కాదే. కన్న బిడ్డ రక్త మాంసాలతో ఆటాడుతున్నారు. కొడుకు తండ్రికి బాండ్ రాయాలట. ఎప్పుడైనా విన్నావా ఈ వింత?" అన్నాడు శ్రీపతి భార్యతో.

అక్కడ జరిగిన సంగతులు విని మ్రాన్పడి కూర్చున్నాడు బాలూ.

"పోనీ రాసెయ్యనివ్వండి. వాడి చదువైపోవడమేగా ముఖ్యం?" అంది శకుంతల.

"నేనూ అదే అనుకున్నాను గాని, జొత్తిగా పదేళ్ళ సంపాదనంత కోరుతోంది ఆ సావిత్రి. బాండెడ్ లేబర్‌ని కూడా ఇంత హీనంగా చూడరేమో" అన్నాడు శ్రీపతి బాధగా.

"మీ అమ్మకి కూడా ఓ మాట చెబితే మంచిదేమో !" అంది శకుంతల బాలూ వైపు చూస్తూ.

బాలూ జవాబు చెప్పలేదు.

"మాటవరసకి చెప్పాలిగా, ఎంతయినా తల్లి కదా, ఆనక విరుచుకుపడుతుంది. చెప్పి రా బాలూ."

బాలూ యాంత్రికంగా లేచి వెళ్తోంటే రఘు గుమ్మం దాక అనుసరించి - "రేపు ఫుట్‌బాల్ మాచ్ ఉంది. తప్పకుండా వెంటనే వచ్చేయి. నువ్వు లేకపోతే మన టీమ్ ఓడిపోతుంది" అన్నాడు బతిమాలుతున్నట్లుగా.

బాలూ తల ఊపేడు.

** ** **

"వీల్లేదు. నీ చేత పశువులా బాండ్ రాయించుకుంటాడా? నువ్వు ఒప్పుకోవడానికి వీల్లేదు" అంటూ అరిచింది అరుంధతి.

"ఇంత అన్యాయం ఎక్కడా చూళ్ళేదు. ఎవరికోసం చెప్పిస్తాడు? నలుగురు పెద్ద మనుషుల చేత అడిగిద్దాం. అందరూ ఇంత గడ్డి పెడితేగాని బుద్ధి రాదు వెధవకి" అంటూ గింజుకొంది వెంకాయమ్మ.

బాలూ నిర్లిప్తంగా బయటికి వచ్చేడు. అతను ఫీజు కట్టాల్సిన ఆఖరి రోజు ఈ రోజుగా మారడానికి ఇంకా ఎన్నో గంటల వ్యవధి లేదు.

** ** **

బాలూ ఎంతకీ రాకపోయేసరికి మాచ్ మొదలయింది. బాలూ లేని టీమ్ డల్‌గా ఆడుతోంది.

రఘు ఒక కంటితో బాలూ కోసమే చూస్తూ ఆడుతున్నాడు.

రఘు తన్నిన బంతి గాలిలోకి లేచి కనిపించనంత ఎత్తుకి ఎగిరి... ఎగిరి... అనుకోనంత దూరం వెళ్ళి ప్లే గ్రౌండ్ దాటేసి పక్కన ఉన్న మల్లెపూల తోటలోని దిగుడు బావిలో పడింది. బాలుకోసం పరిగెత్తిన, వాళ్ళు బావిలోకి తొంగి చూసి నిలువుగుడ్లేసి కెవ్వున అరిచేరు.


ఆట ఆగిపోయింది.

నిముషంలో బావి చుట్టూ జనం క్రిక్కిరిసి పోయేరు.

బాలూ శవం బంతితో పాటు బంతిలా తేలుతోంది.

బాలూతో పాటు కలిసి మెలిసి చదివిన పిల్లలు కార్చిన కన్నీరు బావిలోని నీటి మట్టం పెరిగిందా అన్నట్లు, బాలూ శవం అందరి కళ్ళలోనూ భూతద్దంలో చూసినట్లు కనిపిస్తోంది హృదయవిదారకంగా. ◆


గమనించండి! క్రమ క్రమంగా రోజుకు రెండు నిమిషముల లోపుగా. బలమైన శరీరమునకు సులభ పద్ధతి!



మీ శరీరము యొక్క ప్రతిభాగము మీద బుల్‌వర్కర్ - 3® ఎల్లాగ పనిచేస్తుందో చూడండి.

మీకు ఫలితములు లభించకపోతే, 14 రోజులలో మీరు చూసి... అనుభవించి... కొలుచుకోగలరు!

బుల్‌వర్కర్ - 3 ని పంపుతాము. 14 రోజులు ఇక్కడ చూపించిన వ్యాయామములో ఏదైనా చేస్తూ, రోజుకు 2 నిమిషముల లోపుగా దానిని వాడండి.

మీకు ఫలితములు లభించక పోతే మీరు అద్దములో చూసుకోవచ్చును. బుల్‌వర్కర్ - 3 లో నిర్మించబడ్డ పవర్ మీటర్ మీద కొలుచు కోవచ్చును, మీలో కలిగి వచ్చే క్రొత్త బలమును, నిశ్చయమును అనుభవించ గలరు— అప్పుడు బుల్‌వర్కర్ - 3 ని తిరిగి పంపివెయ్యండి. ప్యాకింగ్, రవాణా చార్జీలు మినహాయి డబ్బు తిరి మీకు పంప బడుతుంది.


ఇటువంటి సవాలును మేము ఎందుకు చేస్తున్నాము? ఎందుకంటే అనేక మంది జనులు, తమంతటతాము ప్రయత్నించేవరకు, బుల్‌వర్కర్ - 3 తెచ్చే ఫలితములను నమ్మలేరు.

అది పని చేస్తుందా? ఎవరినైనా అడగండి. ఆటగాళ్ళు, ముసలి వారు, యువకులు. తన దేహ నిర్మాణమును మార్చు కొన్న జాక్ పెయిలర్ లాంటి యువకుల నుండి. బుల్‌వర్కర్ తన సరియైన దేహస్థితిని పూర్తిగావిల బెట్టు కొనుటకు ఎల్లాగ సహాయపడునో చెప్పే పీటర్ షిల్టన్ లాంటి 10 ప్రసిద్ధి కెక్కిన క్రీడాగారులు. పి.టి. ఇన్‌స్ట్రక్టర్ డాన్ రైట్ నుండి దేహ నిర్మాణములో ప్రసిద్ధి కెక్కిన వారిలాంటి క్రితము మిస్టర్ యూనివర్స్ వరకు. అది అందరికి పని చేస్తుంది!

80% అధిక బలము... వారమునకు 6% వరకు అదనము. ఒకే వారములో 6% అదనపు బలమును...

6 వెలం లోపుగా, బుల్‌వర్కర్ - 3 యొక్క ఐసోమెట్రిక్ / ఐసోటోనిక్ సిద్ధాంతములు, తెచ్చేదనని జర్మన్ వైజ్ఞానికులు ఋజువు పరిచారు!

మీకు ఉక్కు లాంటి గట్టి దండలను ఊహించుకోండి.... విశాలమైన, గంభీరము గు ఛాతి. మోటగా V ఆకారములో వీపు. గట్టి భుజములు, అలసట లేని కాళ్ళు. ఉన్నతమైన సరియైన దేహ స్థితి, సహనశక్తి, అన్నీ లభించగలవు.



అంటే మీరు మీ కండరముల శక్తి రోజు రోజుకు పె-రు-గు-తూం-డు-ట గమనిస్తారు.

అన్ని టికన్నా గొప్ప విషయము: మీ బలమునంతటినీ మీరు వినియోగించవనవసరము లేదు. ఎందు కంటే వైజ్ఞానికంగా మీ పూర్తి బలములో 60% మాత్రమే ప్రతి వ్యాయామమునకు మీకు కావాలని నిరూపించబడినది. రోజుకు ఒక సారి మీరు ప్రతి కదలిక రోజుకు కేవలము 7 సెకండ్లు చెయ్యాలి రోజు ఒక సారి మాత్రమే... ఎందుకంటే ఆ రోజు ఒకసారి చెయ్యడమే అత్యధిక ఫలితముల నిస్తుంది.

సందేహించకండి: ఇప్పుడే చర్య తీసుకోండి. మీరుకోరిన మనిషిగా ఎల్లాగ అవవలెనో తెలుసుకొనుటకు ఇది మీకు అవకాశము. మీ 14 రోజుల గృహ ప్రయత్న బుల్‌వర్కర్-3 ని మీకు పంపుటకు మేము ఎదురు చూస్తున్నాము.

ప్రయత్న కూపన్‌ను ఇప్పుడే పంపండి!

కూపన్ తొలగించ బడినట్లయితే, బుల్‌వర్కర్-3 ని వి.పి.పి ద్వారా రూ. 325/- కు వీరి వద్దనుండి ఆర్డర్ చెయ్యండి: బుల్‌వర్కర్ ప్రై. లి., 15 మార్జ్యా రోడ్, బొంబాయి 400 004.


అన్ని ప్రముఖ స్పోర్ట్సు షాప్‌ల వద్దకూడా-లభించును

ABHA

బుల్‌వర్కర్ ప్రై. లి., కు పోస్ట్ చెయ్యండి BW-903-TL

మెహతా మహల్, 15 మాత్యూ రోడ్, బొంబాయి 400 004.

PW·90



పేరు..........
చిరునామా..........
పిన్..........సంతకము..........